సాక్షి నంద్యాల

ఆదివారం । 13 । ఆగస్టు । 2023



శ్రీశైలంలో భక్తుల రద్దీ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల క్షేత్రానికి శనివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేకువజామున పాతాళగంగలో పుణ్యస్నానాలనంతరం భక్తులు మల్లన్న దర్శనార్థమై క్యూలకు చేరుకున్నారు.



గో సంరక్షణకు విరాళం

శ్రీశైలంటెంపుల్: గో సంరక్షణ నిధికి వరంగల్‌కు చెందిన జి.యుగంధర్ రూ.1,00,100 విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాతకు స్వామి వార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.



బతుకు బాట.. బాధ్యతల మూట

ఈ మహిళలు ఇంటి బాగోగులు చూసుకుంటూనే ఉపాధికి బాటలు వేసుకుంటున్నారు. కష్టాలను పంటి బిగువన భరిస్తూ.. సంతోషాన్ని కుటుంబ సభ్యులందరికీ పంచుతున్నారు. 8లో



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

నంద్యాల జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 91549 87033 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
నంద్యాల	రూ.1,190/-	డోన్	రూ.1,075/-
ఆళ్ళగడ్డ	రూ.1,265/-	నందికొట్కూరు	రూ.1,075/-
బనగానపల్లె	రూ.1,040/-	శ్రీశైలం	రూ.1,125/-

- ★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
- ★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
- ★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
- ★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

న్యూస్‌రీల్

'శ్రీ అహోబిల వాణి' ప్రారంభం



వార్త లేఖ ప్రతులను విడుదల చేస్తున్న పీఠాధిపతి

ఆళ్లగడ్డ: అహోబిలం క్షేత్ర సమాచారంతో 'శ్రీ అహోబిల వాణి' వార్త లేఖను మఠం పీఠాధిపతి శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామీజీ శనివారం ప్రారంభించారు. క్షేత్రంలో నిర్వహించే పూజల విశేషాలు, ఉత్సవాల నిర్వహణ తదితర వివరాలను భక్తులకు తెలిసేలా వార్త లేఖను మఠం శిష్యులు, భక్త బృందం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మఠం ప్రతినిధులు సంపత్, శివప్రసాద్, సేతురామన్ తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ సంపదను పరిరక్షించుకుందాం



హెరిటేజ్ వాక్ నిర్వహిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ: వారసత్వ సంపదను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా పర్యాటక అధికారి, ఇంటాక్ కన్వీనర్ శివకుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం అహోబిలంలో హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఆళ్లగడ్డ, నంద్యాలకు చెందిన పాఠశాలల విద్యార్థులకు పురాతన ఆలయ కట్టడం, సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వ సంపదను భావితరానికి అందించాలన్నారు. కార్యక్రమంలో టూరిజం నోడల్ అధికారి సత్యనారాయణ, అటవీ అధికారి ముర్తుజావలి, మఠం ప్రతినిధులు పాల్గొన్నారు.

వసతులు మెండుగా.. బాలికలకు అండగా!



ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్‌తో బోధన చేస్తున్న దృశ్యం



కస్తూర్బా గాంధీ విద్యాలయం

ఉన్నత విద్యాప్రమాణాలు.. ఆహ్లాదకర వాతావరణం.. ఇంగ్లిషు మీడియంలో బోధన.. ఇలా ఎన్నో సౌకర్యాలతో కార్పొరేట్ విద్యా సంస్థలను తలిపించే కస్తూర్బా విద్యాలయాలు బాలికలకు వరంగా మారాయి. అత్యంత భద్రతతో కూడిన వసతి సదుపాయాలు కల్పిస్తుండడంతో బాలికలు అత్యధిక శాతం వీటిలో చదివేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ విద్యాలయాల్లో సాధారణ విద్యతో పాటు కంప్యూటర్‌లో శిక్షణ ఇస్తున్నారు. యోగాతో పాటు వివిధ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

- కేజీబీవీలతో బాలికల విద్యకు భరోసా
- 6 నుంచి 10వ తరగతి వరకు ఇంగ్లిషు మీడియంలో బోధన
- టెన్త్ తరువాత చదువుకు దూరం కాకూడదనే ఇంటర్ విద్య అమలు
- నాణ్యమైన విద్యకు ఖాళీలన్నీ భర్తీ

కర్నూలు సిటీ: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన వారు.. ఆర్థిక స్థోమత లేనివారు.. చదవాలనే ఆసక్తి ఉన్నా పరిస్థితులు అనూకులించని వారు.. ఇలా ఎంతో మంది బాలికలు గతంలో చదువుకు దూరమయ్యే వారు. అలాంటి వారు విద్యాభ్యాసం చేయాలని లక్ష్యంతో 2005లో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలను ఏర్పాటు చేశారు. వీటిలో 6 నుంచి 10వ తరగతి వరకు మాత్రమే చదువకునే అవకాశం ఉండగా.. ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటర్ మీడియట్ వరకు స్థాయి పెంచారు. అలాగే నాడు - నేడు మనబడి కార్యక్రమంలో భాగంగా సౌకర్యాలు మెరుగు పరిచడంతో కేజీబీవీల్లో చేరేందుకు బాలికలు ఆసక్తి చూపుతున్నారు.

పెరిగిన వసతులు..

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 54 కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాలు ఉన్నాయి. 6 నుంచి 10 వరకు ప్రతి తరగతికి 40 మంది విద్యార్థులు ఉంటారు. పదో తరగతి పూర్తి అయిన తరువాత కాలేజీ విద్యను కొనసాగించలేక చాలా మంది బాలికల చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టేవారు. ఈ విషయం గుర్తించిన ప్రభుత్వం ప్రతి కేజీబీవీల్లో ఇంటర్మీడియేట్ విద్యను ప్రారంభించింది. 2019లో ఉమ్మడి జిల్లాలో 21, గతేడాది మిగిలిన 33 కేజీబీవీల్లోను ఇంటర్ తరగతులు ప్రారంభించారు. ఎంపీసీ, బైపీసీ లాంటి ప్రధాన కోర్సులతో పాటు సీఈసీ, వృత్తి విద్య అయిన ఎంపీహెడబ్ల్యూ కోర్సును ప్రవేశ పెట్టారు. బోధన చేసేందుకు సీఆర్టీ, పీజీటీ,పీఈటీ, ఒకేషనల్ పోస్టులు 230 ఇటీవలే భర్తీ చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ద్వారా డిజిటల్ విద్యను బోధిస్తున్నారు. ఈ రకమైన బోధన ఉమ్మడి జిల్లాలో రెండు, మూడు ప్రైవేటు స్కూళ్లలో మినహా ఏ కార్పొరేట్ స్కూళ్లలో లేదు.



చదువుకుంటున్న బాలికలు

ఇంటిని మరిపించేలా..

కేజీబీవీల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వాచ్ మెన్‌లు, వంట మనుసులు ఇలా ప్రతి ఒక్కరూ మహిళలు మాత్రమే ఉంటారు. విద్యతోపాటు విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి, పౌష్టికాహారం, యూనిఫాం, షూ, దుప్పట్లు అందజేస్తారు. కరాటే శిక్షణతో పాటు ఇంగ్లిష్, గ్రూప్ డిస్కర్షన్, డ్యాన్స్, చిత్రలేఖనం, యోగా, స్వయం ఉపాధి కోర్సులు, కంప్యూటర్ విద్య, బాలికా సాధికారత క్లబ్‌ల ఏర్పాటు తదితర వాటిపై శిక్షణ, అవగాహన కల్పిస్తారు. తల్లిదండ్రులు లేని అనాథ బాలికలకు విద్యాలయంలోనే అన్ని వసతులు, సౌకర్యాలూ కల్పిస్తున్నారు. ప్రతి మూడు నెలలకోసారి 15 రకాల వస్తువులతో కూడిన హెల్త్ - హైజిన్ కిట్‌లు (ఆరోగ్య పరిశుభ్రత కిట్లు) అందజేస్తారు.



యోగాసనాలు వేస్తున్న విద్యార్థినులు

'పది'లో సత్తాచాటిన బాలికలు..

కర్నూలు జిల్లాలో 25 కస్తూర్బాగాంధీ విద్యాలయాలు ఉన్నాయి. వీటిలో 889 మంది విద్యార్థినులు గతేడాది పదోతరగతి పబ్లిక్ పరీక్ష రాయగా.. 487 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 22 మందికి 500 మార్కులకు పైగా వచ్చాయి. జిల్లా స్థాయిలో జగనన్న ఆణిముత్యాలు అవార్డును ఎమ్మిగనూరుకు చెందిన కుమ్మరి చందు, ఆదోనికి చెందిన షేక్ ఫిర్దోస్ బాను, మాల శివలింగమ్మ అందుకున్నారు. నంద్యాల జిల్లాలో 27 కేజీబీవీలు ఉండగా... 973 మంది విద్యార్థినులు గతేడాది పదో తరగతిపరీక్షలు రాయగా.. 508 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో అవుకు గ్రామానికి చెందిన కీర్తన, రుద్రవరం గ్రామానికి చెందిన హేమలత, బేతంచెర్లకు చెందిన లిఖితబాయి జిల్లా స్థాయిలో జగనన్న ఆణిముత్యాలు అవార్డును అందుకున్నారు.

చదువుతోపాటు ఉపాధి శిక్షణ

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) ఉపాధ్యాయినులు విద్యార్థినుల ఉజ్వల భవితకు బాట వేస్తున్నారు. ఒక వైపు చదువు నేర్పిస్తూ మరో వైపు విద్యార్థినుల్లోని సృజనాత్మకతను వెలికితీసి అల్లికలపై శిక్షణ ఇస్తున్నారు. చదువుతోపాటు స్వశక్తితో రాణించేందుకు కావాల్సిన తర్ఫీదు ఇస్తున్నారు. బేతంచెర్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 280 మంది విద్యార్థినులు చదువుతున్నారు. వీరికి వివిధ రకాల అల్లికలు నేర్పిస్తున్నారు. అలాగే చీరలకు ఎంబ్రాయిండింగ్ వేయడం, మగ్గం వర్కు, కుట్టు శిక్షణ, కమ్మల తయారీలో తర్ఫీదు ఇస్తున్నారు. బాలికలు ఆసక్తితో నేర్చుకొని సొంతంగా తయారు చేస్తున్నారు. ఆలయాలకు పూజా సామగ్రిని తీసుకెళ్లే బుట్టలు, తలుపులు, కిటికీల కర్టెన్లు, చీరెలకు ప్రత్యేక మగ్గం వర్కులతో కుచ్చులు, గోడలకు అందాన్ని తెచ్చే వివిధ రకాల అలంకరణ వస్తువులను అలవోకగా తయారు చేస్తున్నారు. కమ్మలు, గాజులు తయారు చేయడంలోనూ నైపుణ్యాన్ని సాధిస్తున్నారు.

ఫ్యాకల్టీని నియమించాం



కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో ఇంటర్మీడియట్ విద్య కూడా అందుబాటులోకి వచ్చింది. ఉమ్మడి జిల్లాలోని అన్ని కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న సీఆర్టీ, పీజీటీ, పీఈటీ, ప్రిన్సిపాల్ పోస్టులను ఇటీవలే భర్తీ చేశాం. ప్రస్తుతం కేజీబీవీలకు భారీ డిమాండ్ పెరిగింది. ఇందుకు అనుగుణంగా నాణ్యమైన విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. – డా.కె వేణుగోపాల్, సమగ్ర శిక్ష అదనపు కో–ఆర్డినేటర్

ఇంగ్లిష్ మీడియం చదువుతున్నా



కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం చాలా బాగుంది. నేను ఇంగ్లిష్ మీడియం చదువుతున్నా. స్కూల్‌లో ఇంటి వాతావరణం ఉంటుంది. ప్రతి రోజు ఉదయం యోగా చేయిస్తున్నారు. పాఠ్యంశాలు సైతం చాలా చక్కగా చెబుతున్నారు. ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. పాఠ్యాంశాల్లో ఏవైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేస్తున్నారు. భోజనం సైతం చాలా బాగుంది. – డి.సుజాని, 6వ తరగతి, పంచలింగాల కేజీబీవీ

మద్దిలేటయ్య క్షేత్రాభివృద్ధికి కృషి



ఆర్ఎస్ రంగాపురం సమీపంలో మద్దిలేటి స్వామి ఆలయ ముఖద్వార నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి బుగ్గన, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి తదితరులు

- ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా
- శ్రీచక్రం ఆకారంలో మహా ప్రాకార మండప నిర్మాణం
- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల: శ్రీ మద్దిలేటి నరసింహస్వామి క్షేత్రాభివృద్ధికి మరింత కృషి చేస్తానని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. శనివారం మద్దిలేటి నరసింహస్వామి ఆలయ రహదారిలో ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో రూ.2.75 కోట్లతో గ్రానైట్‌తో నిర్మించే ఆలయ ముఖ ద్వారానికి శిలాఫలకాన్ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆవిష్కరించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీ మద్దిలేటి స్వామి వారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. భక్తులకు సౌకర్యాల కల్పన, ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తామన్నారు. వాస్తు శిల్పులు, స్థపతి, దేశం నలుమూలల నుంచి వచ్చిన ఆర్కిటెక్ బృందం సభ్యులు డిజైన్ చేసిన శ్రీచక్రం ఆకారంలో రూ.12.70 కోట్లతో మహా ప్రాకార మండపం నిర్మాణం, స్వామి వారి పాదమండపం సమీపంలో హరిత హోటల్, పార్కు, ఆంపిథియేటర్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ఆలయానికి రూ.9.80 కోట్లతో డబుల్ రహదారి, రూ.2.50 కోట్లతో అమ్మవారి ఆలయం, రూ.3.90 కోట్లతో స్వామివారి ఆలయ పునర్నిర్మాణం చేపట్టడమే కాకుండా ఆలయ ఆవరణలో రూ.1.98 కోట్లతో సీసీ రోడ్లు, కల్వర్టు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మద్దిలేటిస్వామి అనుగ్రహంతో క్షేత్రాభివృద్ధికి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రానున్న రోజుల్లో మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆలయం నిర్మాణాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీ కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్ రెడ్డి, రామ మహేశ్వర్‌రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, రంగస్వామి, మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుబ్బమ్మ, నాగేషు, రామచంద్రారెడ్డి, తిమోతీ, సత్యం రెడ్డి, రంగాపురం, గోరుమానుకొండ, గూటుపల్లె సర్పంచ్‌లు గుమ్మగాల్ల రాజు, శ్రీరాములు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దిగివస్తున్న టమాట!

- అనంతపురం జిల్లాలో పోటెత్తిన దిగుబడులు
- క్రమంగా తగ్గుతున్న ధర
- రైతుబజారులో కిలో రూ.50 మాత్రమే

కర్నూలు(అగ్రికల్చర్): టమాట ధర దిగి వస్తుండటంతో వినియోగదారులు ఉపశమనం పొందుతున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా టమాట ధరలు వినియోగదారులను ఉక్కిరిబిక్కిరి చేశాయి. కర్నూలులో గరిష్ఠంగా కిలో ధర రూ.180 వరకు వెళ్లింది. నంద్యాలలో కిలో ధర రూ.200 కూడా దాటింది. అయితే వినియోగదారులకు ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవతో సబ్సిడీపై కిలో రూ.50 ప్రకారం కర్నూలు, ఆదోని, నంద్యాలల్లో పంపిణీ చేసింది. ఈ విషయంలో ప్రభుత్వం కిలోకు రూ.50 నుంచి రూ.105 వరకు సబ్సిడీ భరించింది. అయితే వినియోగదారులను ఉక్కిరిబిక్కిరి చేసిన టమాట ధర క్రమంగా దిగి వస్తోంది. శనివారం కర్నూలు రైతు బజారులో కిలో టమాట ధర రూ.50 మాత్రమే పలికింది. ఈ నెల చివరికి ధరలు మరింత తగ్గే అవకాశం కనిపిస్తోంది. అనంతపురం జిల్లా, కర్ణాటకలో సాగు చేసిన టమాట మార్కెట్‌లోకి పోటెత్తుతోంది. కర్నూలు జిల్లాలో సాగు చేసిన పంట ఈ నెల చివరికి మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉంది. ఈ కారణంగానే ధర తగ్గుతో వస్తోంది.

సైబర్ నేరగాళ్ల కొత్త మోసం

- అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హెచ్చరిక

బొమ్మల సత్రం: 'మీరు చెల్లించిన ఆదాయ పన్ను ప్రభుత్వం మీకు వాపసు చేసింది' అంటూ మోసపూరిత మెసేజ్‌లు మొబైల్‌కు పంపించి బ్యాంకు అకౌంట్‌లో నగదు దోచుకునే సరికొత్త మోసానికి సైబర్ నేరగాళ్లు తెర తీశారని, అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారన్నారు. 'ప్రభుత్వం మీకు ఆదాయ పన్ను వాపసు చేసిందని, దిగువ ఉన్న లింక్‌పై క్లిక్ చేసి వివరాలు నమోదు చేసి మీ నగదు తీసుకోండి' అంటూ మెసేజ్‌లను మొబైల్ ఫోన్లకు పంపుతున్నారన్నారు. ఆ లింక్‌పై క్లిక్ చేసి వివరాలు నమోదు చేసి, ఓటీపీ ఎంటర్ చేయగానే మొబైల్ ఫోన్ నేరగాళ్లు హ్యాక్ చేసి, వ్యక్తిగత సమాచారంతో పాటు బ్యాంకు వివరాలు దుర్వినియోగం చేసే అవకాశం ఉందన్నారు. ఎవరైనా ఈ తరహా మోసాలకు గురైతే వెంటనే 1930కు, నంద్యాల సైబర్ సెల్ నెం. 9154987034కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. www.cybercrime.gov. in వైబ్ సైట్‌లో గాని ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు.

'నా మట్టి–నా దేశం'తో సమైక్యతా భావం

- ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల(సిటీ): 'నా మట్టి–నా దేశం' కార్యక్రమంతో సమైక్యతా భావం వెల్లివిరిస్తుందని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 'నా మట్టి – నా దేశం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సలహాదారు హబీబుల్లా, మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ మాబున్నిసాలు ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ పోచా మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలమే ఈ స్వేచ్ఛా భారతమన్నారు. మనకు స్వాతంత్య్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయినందున ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి–నా దేశం, నేల తల్లికి నమస్కారం –వీరులకు వందనం కార్యక్రమాలను నిర్వహించడం హర్షణీయమన్నారు. జన్మనిచ్చిన నేల తల్లిని, స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంతో నాటి త్యాగ ధనులను స్మరణ చేసుకోవడం మంచిదన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ నంద్యాల పట్టణం నుంచి పలువురు వీరులు స్వాతంత్య్ర పోరుబాటలో తమ జీవితాలను త్యాగం చేసారన్నారు. వారి సేవలను స్మరించుకుని కుటుంబాలను గౌరవించడం మన ప్రథమ కర్తవ్యమన్నారు. పలువురు స్వాతంత్య్ర యోధుల వారసులు తమ పెద్దల అనుభవాలను పంచుకున్నారు. అనంతరం వీరులకు వందనంలో భాగంగా స్వాతంత్య్ర సమర యోధుల కుటుంబాలను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా దేశ భక్తిని రగిల్చేందుకు, ప్రజలలో ఉన్నత భావాలు పెంపొందించేందుకు మున్సిపల్ కమిషనర్ పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మువ్వన్నెల జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, కో ఆప్షన్ మెంబర్లు, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళా రెడ్డి, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ వార్డు ఇంచార్జ్‌లు, నాయకులు, మున్సిపల్, సచివాలయ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబీకులను సన్మానిస్తున్న ఎంపీ పోచా, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా తదితరులు



క్లుప్తంగా

నీటి కుంటలో పడి బాలిక మృతి


మృతిచెందిన కీర్తన

శిరివెళ్ల: నీటి కుంటలో పడి ఓ బాలిక మృతి చెందింది. సర్వ నరసింహ స్వామి ఆలయ పరిసరాల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల మేరకు.. ఆలయ పరిసర ప్రాంతాల్లో కొద్ది రోజులుగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు వజ్రాల కోసం అన్వేషిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 11వ తేదీన గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామానికి చెందిన హుసేని దంపతులు వజ్రాల వేటలో ఉన్నారు. తల్లిదండ్రుల వెంట వచ్చిన బాలిక రెడ్డిపల్లె కీర్తన (14) ఆలయ పరిసర ప్రాంతాల్లో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కాలు జారి నీటి కుంటలో పడి మృతి చెందింది. తమ కూతురుకు మతిస్థిమితం లేదని, వజ్రాల అన్వేషణలో ఉండి కూమార్తెను గమనించలేకపోవడంతోనే ప్రమాదం జరిగిందని తండ్రి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్ఐ వివరించారు.

టీబీ డ్యాంలో నిలకడగా ఇన్‌ఫ్లో


తుంగభద్ర జలాశయం

హొళగుంద: కర్ణాటకలోని హొస్పేట్ వద్దనున్న తుంగభద్ర జలాశయంలోకి ఇన్‌ఫ్లో నిలకడగా ఉంది. గత మూడు రోజులు నుంచి జలాశయానికి వచ్చే వరద నీరు, డ్యాం నుంచి కాలువలకు వదులుతున్న నీటి పరిమాణం కొద్దిపాటి తేడాతో సమంగా ఉంటోంది. శివమొగ్గ, మలేనాడు, ఆగుంబే, తీర్థనహళ్లి, శృంగేరి, వరనాడు, చిక్కమంగళూరు తదితర డ్యాం ఎగువ ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. దీంతో 1,633 అడుగులతో 105.788 టీఎంసీల పూర్తి స్థాయి మట్టానికి గాను శనివారం 1,628.70 అడుగులతో 89.261 టీఎంసీల నీరు నిల్వ ఉంది. డ్యాంకు ఇన్‌ఫ్లో 12,560 క్యూసెక్కులుండగా, ఔట్‌ఫ్లో 11,392 క్యూసెక్కులు. ఇక దిగువ కాలువ (ఎల్లెల్సీ)కు సంబంధించి ఆంధ్ర కాలువ ప్రారంభమయ్యే 250 కి.మీ(హొన్నూర్ సెక్షన్) వద్ద 547 క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతోంది.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి



ఎమ్మిగనూరురూరల్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ ఎదుట శనివారం సాయంత్రం గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందాడు. ఈయన మధ్యాహ్నం ఆర్టీసీ బస్టాండ్‌లో నుంచి బయటకు వచ్చినట్లు ఆటో డ్రైవర్లు చెప్పారు. దుకాణాల ముందు పడుకొని ఉండటం, సాయంత్రం అయినా అచేతనంగా ఉండటంతో అనుమానం వచ్చి పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు వృద్ధుడు మృతి చెందినట్లు గుర్తించారు. అయితే మృతుడి దగ్గర ఎలాంటి ఆధారం లేకపోవటంతో ఊరు, పేరు గుర్తించటం కష్టంగా మారింది. మృతుడి వయస్సు 65 నుంచి 70 సంవత్సరాలు ఉండవచ్చునని పోలీసులు తెలిపారు. ఎవరైనా గుర్తుపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.


వేరుశనగలను ఉడకబెడుతున్న మహిళ

సండే స్పెషల్

కర్నూలు నగర శివారులోని దూపాడుకు చెందిన మల్లీశ్వరి 9వ తరగతి వరకు చదువుకుని మధ్యలోనే చదువు మానేసింది. భర్త పేరు శ్రీహరి. డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఇటీవలే వివాహమైంది. అయితే జీవితంలో స్థిరపడేందుకు భర్త చదువుపై దృష్టి సారించగా, ఈమె మాత్రం కుటుంబ పోషణ నిమిత్తం వేరుశనక్కాయలను విక్రయిస్తోంది.

దూపాడుకు చెందిన షారోమి భర్త శ్రీకాంత్ దివ్యాంగుడు. ఇతను బి.కాం కంప్యూటర్స్ పూర్తి చేశాడు. ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నాడు. అయితే ఇంటి వద్ద ఊరికే ఉండలేక కూలి పనులకు వెళ్తున్నాడు. భర్త మాత్రమే కష్టపడితే ఇల్లు గడవటం కష్టమని భావించి ఈమె కూడా చెనిక్కాయల విక్రయానికి వెళ్తోంది.

బతుకు బాట.. బాధ్యతల మూట!

అవకాశాలను అందిపుచ్చుకోవడంలోనే కాదు సృష్టించుకోవడంలోనూ మహిళలు ఎప్పుడూ ముందుంటారు. తన కాళ్లపై తాను నిలబడే ప్రయత్నం చేయడమే కాదు.. కుటుంబం కోసం ఎందాకైనా వెళ్లడం వీరికే సాధ్యం. భర్త కష్టపడుతున్నా.. పిల్లలకు బాధ కలిగినా ఆ ప్రాణం విలవిల్లాడుతుంది. ఇంటిని చక్కదిద్దుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తుంది. తన కడుపు కాలుతున్నా ఇంట్లో అందరి కడుపు చల్లగా ఉండాలని కోరుకుంటుంది. కష్టాలను పంటి బిగువన భరిస్తూ.. సంతోషాన్ని కుటుంబ సభ్యులందరికీ పంచుతుంది. తాను కరిగిపోతున్నా వెలుగులు పంచేందుకు తాపత్రయ పడుతుంది. నగరంలో వేరుశనక్కాయలను విక్రయించే మహిళలను చూస్తే వీళ్లు ఆడ.. పిల్లలు కాదు ఇంటికి దీపాలనే విషయం ఇట్టే అర్థమవుతుంది.

– సాక్షి, కర్నూలు డెస్క్

జీవనోపాధిగా చెనిక్కాయల విక్రయం

- ఉదయం 5 గంటలకే దినచర్య మొదలు
- ఇంటిని చక్కదిద్ది నగరంలోకి అడుగు
- చేతిలో 25 కిలోల బరువుతో రోజంతా కాలినడక
- నరుకు పూర్తయ్యే వరకు రోడ్లపైనే..
- పిల్లల చదువుకు అత్యంత ప్రాధాన్యం

ఆధునిక ప్రపంచంలో మహిళలు అవనిలోనే కాదు, ఆకాశంలోనూ సగభాగం కోరుకుంటున్న రోజులివి. ఉద్యోగం చేస్తున్న మహిళలు ఇంటి పనిలో భర్తలు కూడా భాగస్వాములు కావాలని కోరుకోవడం సహజం. నేను ఎందులో తక్కువని బేరీజు వేసుకుంటున్న తరుణంలో ఈ మహిళలు ఇంటి బాగోగులు చూసుకుంటూనే ఉపాధికి బాటలు వేసుకుంటున్నారు. ఉదయాన్నే 5 గంటలకు నిద్ర లేచి తమ దినచర్యను మొదలు పెడుతున్నారు. వేరుశనగ కాయలను ఉడకబెట్టేందుకు సుమారు రెండు మూడు గంటల సమయం పడుతుంది. ఈ పని 6 గంటల నుంచి ప్రారంభిస్తారు. ఒకవైపు ఇవి ఉడుకుతుండగానే.. పిల్లలను పాఠశాలలకు సిద్ధం చేయడం, కుటుంబ సభ్యులకు భోజనాలు సిద్ధం చేయడం చేస్తారు. ఆడపిల్లను బయటకు పంపాలంటే కూడా ఎక్కడ పోకిరీలు ఉంటారో, ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటుందేమోననే భయం కుటుంబ సభ్యుల్లో ఉంటుంది. అయితే ఈ మహిళల ప్రతి అడుగులోనూ ఆత్మస్థైర్యం కనిపిస్తుంది. ఉదయం నుంచి రాత్రి ఇంటికి చేరుకునే వరకు రోడ్ల మీదనే తిరుగుతూ విక్రయాలు త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో కనిపిస్తారు. కుటుంబ బాధ్యతలను భుజానికెత్తుకుంటే మహిళలు ఎలాంటి అవాంతరాలనైనా అధిగమిస్తారనేందుకు ఉదాహరణగా నిలుస్తున్నారు.

చదువు విలువ తెలుసుకొని..


కుమార్తెను స్కూల్‌కు పంపుతూ..

కులంలో చదువుకున్న వాళ్లు చాలా తక్కువ. ఇప్పుడిప్పుడే చదువు విలువ తెలుసుకొని తాము కష్టపడినా తమ పిల్లలు విద్యాబుద్ధులు నేర్చుకోవాలని కోరుకుంటున్నారు. ఇందుకోసమే ఈ మహిళలు తమ ఒళ్లు హూనమవుతున్నా చెమటోడ్చి పిల్లల బంగారు భవితకు బాటలు వేస్తున్నారు. ఈ కోవలోనే పిల్లలను పాఠశాలకు సిద్ధం చేసిన తర్వాతే తమ జీవనోపాధికి బయలుదేరుతున్నారు. ఇలా కొందరు ఇప్పటికే డిగ్రీలు పూర్తి చేయగా, మరికొందరు తల్లిదండ్రుల కలను సాకారం చేసే దిశగా ప్రయత్నాల్లో ఉన్నారు. గతంలో ఆడపిల్లలకు చదువు ఎందుకని భావించినా, ఇప్పుడు ఆ విషయంలోనూ మార్పు వచ్చింది. మగపిల్లలతో సమానంగా ఆడ పిల్లలను కూడా చదివిస్తుండటంతో వీరిలోని మార్పును తెలియజేస్తుంది.

రోజంతా కాలి నడకనే..

సెల్‌ఫోన్ రాకతో ప్రపంచం అరచేతిలో ఇమిడిపోతోంది. ఏది కావాలన్నా ఇంటి నుంచే ఆర్డర్ పెట్టి తెప్పించుకోవడం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో అడుగు తీసి అడుగు వేయాలన్నా బద్ధకమే. అత్యవసరమై బయటకు వెళ్లాల్సి వస్తే ద్విచక్ర వాహనం, లేదంటే కారు తప్పనిసరి. అలాంటిది ఈ మహిళలు ఉదయం లేచింది మొదలు, రాత్రి తిరిగి ఇంటికి చేరుకునే వరకు కాలి నడకన తిరుగుతూనే ఉంటున్నారు. ఆరోగ్యం పాడవుతుందని తెలిసి ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వెళ్లాల్సి వచ్చినా చాలా మంది నాలుగు అడుగులు వేసి చెమటలు కక్కుతుంటారు. అలాంటిది ఈ మహిళలు ఒక్క చోట నిల్చోకుండా తిరుగుతూనే ఉంటున్నారు.

సరుకు అయిపోయాకే ఇంటికి..

చిన్న పిల్లలను ఇంటి వద్దే వదిలేసి వెళ్తున్న ఈ మహిళలు తిరిగి ఇంటికి చేరుకునే సరికి సాయంకాలం దాటుతుంది. పాలు తాగే పిల్లలు ఎలా ఉన్నారోననే బెంగ ఒక వైపు వేధిస్తున్నా.. ఇంకో వైపు వెంట తీసుకెళ్లిన వేరుశనక్కాయలను ఎలాగైనా అమ్మేయాలనే తపన ఉంటుంది. ఒక్కో రోజు త్వరగానే కాయలు అమ్ముడుపోయినా, కొన్నిసార్లు మిగిలిపోతుంటాయని.. వాటిని పారేయాల్సి వస్తుందని చెబుతున్నారు. పిల్లలు పాఠశాలల నుంచి వచ్చే సమయానికి ఇళ్లు చేరుకోవాలనే ఆత్రుత ఉన్నా విక్రయాల మీదనే తాము ఇళ్లు చేరుకోవడం ఆధారపడి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




ఫొటోలు: డి.హుస్సేన్

ఉపాధి చూపిన వేరుశనగ అమ్మకాలు

సుమారు 30 ఏళ్ల కిందటి మాట. అప్పట్లో ఏ పని చేయాలో తెలియక వీరిలో చాలా మంది ముంబయికి వలస వెళ్లారు. అక్కడ కొద్ది మంది తోచిన పని చేసుకున్నా.. కొందరు వేరుశనక్కాయల విక్రయాన్ని ఉపాధిగా ఎంచుకున్నారు. వీరిలో ఒకరు రామరాజు. ఈయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. పిల్లలు పెద్దవారు అవుతుండటంతో తిరిగి సొంతూరుకు చేరుకున్నారు. ఇక్కడకు వచ్చినా ఏ పని చేయాలో తెలియక ముంబయిలో ఉపాధి చూపిన వేరుశనక్కాయలనే ఇక్కడ కూడా విక్రయించడం మొదలు పెట్టారు. పిల్లలకు కూడా ఇదే జీవనాధారంగా మారింది.

కడుపు నింపని కులవృత్తి

వీరి పూర్వీకులు వీధి నాటకాలు, తోలుబొమ్మలాటతో జీవనం సాగించారు. తదనంతరం తరాలు కూడా అదే బాటలో పయనించినా సినిమాలు, టీవీలు.. ఆ తర్వాత సీరియళ్లు పెరిగిపోవడంతో వీటికి ఆదరణ తగ్గిపోయింది. గతంలో పండగలు, పబ్బాల సమయంలోనూ.. తిరునాళ్లలో అప్పుడప్పుడు పిలిపించినా ఇప్పుడు ఆ ఊసే కరువైందంటున్నారు. విధిలేని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయాలను వెతుక్కుంటున్నామని, ఒక్కరే కష్టపడితే ఇంటిల్లిపాదీ కూర్చొని తినే పరిస్థితి లేకపోవడంతో ఆడవాళ్లు కూడా రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు.

ఒంటిచేత్తో..

వేరుశనక్కాయలను విక్రయించడం అంటే మాటలు కాదనే విషయం ఈ మహిళల కష్టం చూస్తే అర్థమవుతుంది. ఒక్కొక్కరు రోజూ సుమారు 5 కేజీల వేరుశనక్కాయలను విక్రయానికి తీసుకెళ్తారు. అయితే ఉడకబెట్టినవి కావడంతో వీటి బరువు మరింత పెరుగుతుంది. వీటిని ఓ వెదురు బక్కెట్‌లో వేసుకొని ఒక్క చేత్తో వేసుకొని తిరుగుతూ విక్రయిస్తారు. సుమారు 25 కేజీల బరువును ఒకే చేతితో మార్పు చేసుకుంటూ కాలి నడకనే తిరుగుతుంటారు. అలా తీసుకొచ్చిన వేరుశనక్కాయలు అమ్ముడుపోయే వరకు వీళ్ల కాలి నడకన తిరుగుతూనే ఉండటం కుటుంబం పట్ల ఆ మహిళలకు ఉన్న బాధ్యతకు నిదర్శనం. రోజంతా కష్టపడితే సుమారు రూ.500 వస్తుందని, అన్ని ఖర్చులు పోను రూ.200 నుంచి రూ.250 వరకు మిగులుతుందని చెబుతున్నారు.

ఒక్కొక్కరు ఒక్కో ప్రాంతంలో..

దూపాడు గ్రామంలో వేరుశనక్కాయలు విక్రయించే మహిళలు సుమారు 30 మందికి పైనే ఉంటారు. మరికొందరు మహిళలు పర్సులు, ఇతరత్రాలు విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. అయితే ఎవరు ఏ ప్రాంతంలో విక్రయించాలనే విషయమై వీరు ముందుగానే చర్చించుకుంటారు. ఆ ప్రాంతంలో వారు మాత్రమే విక్రయాలు చేపడతారు. మరొకరు ఆ ప్రాంతానికి వెళ్లరు. నిర్ణీత ప్రాంతంలో ఆ మహిళ కాలి నడకన తిరుగుతూనే కనిపించిన వారందరినీ వేరుశనక్కాయలు కొనుక్కునే దిశగా వేడుకోవడం కనిపిస్తుంది.

చిత్రమైన పెళ్లి తంతు



ఈ కుటుంబాలు గతంలో మహారాష్ట్రలో ఉండగా అక్కడ విచిత్రమైన పెళ్లి తంతు జరిగేది. ఆడపిల్ల పుట్టగానే పళ్లెంలో పెట్టి ఎవరింటికైతే కోడలిగా వెళ్లాలి అనుకుంటారో వాళ్లకు ఇచ్చేస్తారు. పాపకు ఆరు నెలల వయస్సు రాగానే మెట్టినింటికి పంపేస్తారు. ఇప్పటికీ ఇలాంటి సంప్రదాయం మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతోంది. ఇదే కోవలో వీరి ఇళ్లలోనూ కొందరికి అప్పట్లో పెళ్లిళ్లు జరిగినా, ఆ తర్వాత కలిగే నష్టాలను తెలుసుకొని ఇప్పుడిప్పుడే ఆధునిక ప్రపంచానికి అనుగుణంగా వివాహాలను జరిపిస్తున్నారు. అయితే ఇప్పుడు కూడా కొందరు ఐదు సంవత్సరాల వయస్సులో ఏ అమ్మాయిని, ఏ అబ్బాయితో వివాహం చేయాలనే విషయమై నిశ్చయం చేసుకుంటున్నారు. బంధువుల మధ్య జరిగే ఈ ఒప్పందం ముగిసిన తర్వాత ఆకులు పంచుకోవడం, ఆ తర్వాత టీ తాగడంతో ఒప్పందం చేసుకున్నట్లవుతుంది. పెళ్లి మాత్రం ఇద్దరికీ వివాహ వయస్సు పూర్తయ్యాకే చేస్తున్నారు.

వరిలో రెండు జీఏపీ పొలంబడులు

కర్నూలు(అగ్రికల్చర్): గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్ (జీఏపీ) కింద ఈ ఏడాది సీ బెళగల్ మండలంలో వరి పంటలో రెండు ప్రత్యేక పొలంబడి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఒక్కో పొలంబడిలో 25 ఎకరాల వరి సాగు ఉంటుంది. వీటిని ప్రత్యేక ప్రదర్శన క్షేత్రాలుగా వ్యవహరిస్తారు. ఈ మండలంలోని గుండ్రేవులలో మండల వ్యవసాయ అధికారి, కొండాపురం గ్రామంలో రైతుభరోసా కేంద్రం ఇన్‌చార్జ్ గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్ పొలంబడి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఆహార పంట అయిన వరిలో కెమికల్స్ ప్రభావం లేని నాణ్యమైన దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో జీఏపీ పొలంబడి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం వరి సాగుకు సంబంధించి నారుమళ్లు పోశారు. పొలంలో నాట్లు వేసిన తర్వాత ప్రత్యేక పొలంబడి కార్యక్రమాలను నిర్వహిస్తారు. జీఏపీ పొలంబడి నిర్వహణకు సంబంధించి ఏఓ, ఆర్‌బీకే ఇన్‌చార్జిలకు, రైతులకు వెబెక్స్ ద్వారా శాస్త్రవేత్తలు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. పొలంబడి కార్యక్రమాలతో తుంగభద్ర రైతు ఉత్పత్తిదారుల సంస్థను కూడా అనుసంధానం చేశారు. జీఏపీ పద్ధతులతో పండించిన ధాన్యం ఉత్పత్తులకు ఐఎన్‌డీ జీఏపీ సర్టిఫికెట్ కూడ జారీ అవుతుంది. ఈ సర్టిఫికెట్ ఉన్న పంటకు మార్కెట్‌లో మంచి ధర లభిస్తుందని వ్యవసాయ అధికార వర్గాలు తెలిపాయి.

ఐక్య పోరాటాలతోనే ఫలితాలు సాధ్యం

- ఏపీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్, ఆఫీసర్స్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సునీల్‌కుమార్

కర్నూలు(అర్బన్): రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులందరూ ఐకమత్యంతో పోరాటాలు చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యమని ఏపీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అండ్ ఆఫీసర్స్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎం.సునీల్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో పీఆర్ క్వాలిటీ కంట్రోల్ డీఈఈ హెచ్‌డీ ఈరన్న అధ్యక్షతన జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఇతర సంఘాలపై ఆధారపడకుండా మన హక్కులను కాపాడుకునేందుకు సమిష్టిగా మనమే పోరాడాలన్నారు. భావి తరాల కోసం జేఏసీని మరింత విస్తరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం జిల్లా జేఏసీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా రాజ్యలక్ష్మి, కో చైర్మన్లుగా గోన నాగరాజు, శ్రీరాములు, కార్యదర్శిగా జయకర్, కోశాధికారిగా వేణు, సలహాదారులుగా వై.రామయ్య, వై.జయరాజు, కె.చిన్న నారాయణ, శివరాముడు ఎన్నికయ్యారు. సమావేశంలో జిల్లా జేఏసీ కో చైర్మన్ గోన నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర చైర్మన్ ఎం.సునీల్‌కుమార్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

SI FREE COACHING

■ SI, ఫిజికల్ టెస్టుకు 100% ఫ్రీ కోచింగ్ ఈ అవకాశం నేడు/రేపు మాత్రమే. క్లాసులు ప్రారంభమైనవి. స్టార్ కోచింగ్ సెంటర్, నంద్యాల. 87908 44959, (హాస్టల్+జిమ్ కలవు) [L-787413]

PARAMEDICAL

■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1909]

DMLT (బ్లడ్ టెస్ట్ కోర్స్)

■ లాస్ట్ డేట్ (ఆగస్టు 19th) DMLT (బ్లడ్ టెస్ట్ కోర్స్) నందు ఫ్రీ ఎడ్యుకేషన్+ఫ్రీ హాస్టల్. Q : ఇంటర్ ఏదీ గ్రూప్. కాలేజీకి రాకపోయినా డైరెక్ట్ ఎగ్జామ్స్‌కి అవకాశం కలదు. సంప్ర : 8121661651. ATP. [A-2703]

REAL ESTATE

■ నంద్యాల చెక్‌పోస్ట్ దగ్గరలో 36.50 లక్షలలో 2BHK Flat & గణేష్‌నగర్‌లో ఫ్లాట్ 23.90 లక్షలు మొదలు & సాయిక్రిష్ణ డిగ్రీ కాలేజ్ దగ్గర ఓపెన్ ప్లాట్ 22 లక్షలు సేల్ కలదు. 90145 80500 [L-787400]

■ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వ్యవసాయ, వ్యవసాయేతర భూములు వెంచర్ల కోసం ప్రముఖ సంస్థకు తక్షణం కావలెను. రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తక్షణం సంప్ర : 9948801112 [HA-30034]

PLOT FOR SALE

■ కర్నూలు పంచలింగాల స్కంద గార్డేనియ వెంచర్ డి.బ్లాక్ నందు 30x50 సైజు గల 3.5 సెంట్ల పడమర ఫేస్ ప్లాట్ నెం. 12 అమ్మకానికి కలదు. 90529 59380 [L-787419]

■ ప్లాట్లు, ప్లాట్లు, ప్లాట్లు ప్రకృతి రియల్ ఎస్టేట్ న్యూ వెంచర్ నందు ఓపెన్ ప్లాట్స్ కలవు. అతి తక్కువ ధరలకే అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్. 100% టైటిల్ క్లియర్. సెల్: 94401 58901 [L-787399]

■ కర్నూలు-నంద్యాల రోడ్డు హైవే నన్నూరులో నూతన వెంచర్‌లో 30x45, 50x45 సైజు గల కార్నర్ ఓపెన్ ప్లాట్లు అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. సంప్ర: 93938 20555 [L-787294]

■ ఓర్వకల్లు ఎయిర్ పోర్టు వెనుక శకునాల ఇండస్ట్రియల్ హబ్ దగ్గరలో సోలార్ పార్క్ ప్రక్కన, 30x40 (2.75 సెంట్లు) ప్లాటు కేవలం 3 లక్షలు మాత్రమే. EMI సౌకర్యం కలదు. నితిక డెవలపర్స్, 98884 24222 [L-787414]

■ కర్నూలు నంద్యాల రోడ్, మారుతి హిల్స్ నందలి 2.75సెంట్లు, సిబ్లాక్, నందలి 3 సెంట్లు, ssid వారి హైవే హైటెక్ సిటి నందలి 3.50సెంట్లు గల మూడు ప్లాట్స్ అమ్మబడును. 9491343345, 7997130234 [G-7482]

■ కర్నూల్-కోడుమూరు కి అతి దగ్గరలో గజం 2480 రూపాయలు మాత్రమే, ఎర్రచందనం మొక్కలతో 90 లక్షల లాభం, 5గ్రామ్ గోల్డ్ స్పెషల్ ఆఫర్, పార్ట్/ఫుల్ టైం ఏజెంట్స్ కావలెను. ఫోన్ : 7207210963 [H-189516]

FLAT FOR SALE

■ Kuda Approval తో గణేష్‌నగర్‌లో పద్మాస్ రెసిడెన్సీ & నంద్యాల చెక్‌పోస్ట్ నేహ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో 2BHK Flats, ఫుల్లారెడ్డి డెంటల్ కాలేజ్ మెయిన్ రోడ్డుకి లగ్జరీ 3BHK & Duplex Villas అమ్మకానికి కలవు. 90143 35313 [L-787401]

■ 2BHK WEST FACE 2ND FLOOR LAKE RIDGE APARTMENT BESIDE PLACE FUNCTION HALL MAASAJID KURNOOL. CON: 8639041316 [C-777182]

HOUSE FOR SALE

■ కర్నూలు-బిర్లాగేట్ దగ్గరలో స్కంద ఆఫీసు వెనుక ఎండోమెంట్ కాలనీలో తూర్పు ముఖం గల 5 1/2 సెంట్లలో 2 ఫ్లోర్స్ మరియు వాచ్‌మెన్ రూం గల అప్రూవ్డ్ LP No. House For Sale. Fixed Rate: 1.20 Crores. Contact: 79955 44946 [L-787418]

■ రిలయన్స్ మార్ట్ పార్థసారధి నగర్ 27x60, 3.70 సెంట్లు N/Fలో 2 BHK హౌస్ మంచి మెటీరియల్స్‌తో కట్టించి ఇవ్వబడును. (నో బ్రోకర్స్). ఫోన్ : 79814 46005 [V-36454]

LAND FOR SALE

■ Urgent Sale. 3 Acres Land for sale. (380x350 Size) in Tippaipalli Village, Near Orvakal. Per Acre 15 Lakhs Only. 75699 31552 [L-787416]

SALE / RENT

■ Flat For sale 3BHK (North) Flat No. 403, 1460 SFT, Kondaveedu Apartment, Abdullah Khan Estate, Kurnool. Cell: 63027 08161 [L-787406]

TO - LET

■ కర్నూలు జిల్లా కేంద్రంలో 3825 చదరపు అడుగుల విస్తీర్ణంలో 2BHK ఇల్లు అద్దెకు ఇవ్వబడును. ఇది 2 పెద్ద గదులు మరియు 3 బాత్‌రూమ్‌లతో కూడిన భారీ విశాలమైన గది మరియు డైనింగ్ హాల్‌ను కలిగి ఉంది. ఆఫీసులకు చాలా అనుకూలంగా ఉంటుంది. ఈ భవనం నుండి అన్ని సేవా అవసరాలు చాలా సమీపంలో ఉన్నాయి మరియు అన్ని ప్రధాన పాఠశాలలు & హాస్పిటల్స్‌కు అందుబాటులో ఉంటాయి. చిరునామా: 40/30A-25, భూపాల్ కాంప్లెక్స్ ఎదురుగా, మేడం కాంపౌండ్, పంకజ్ లాడ్జ్ దగ్గర, కర్నూలు. సంప్ర: 98851 50584 [L-787292]

SERVICES

MACHINES FOR SALE

■ TATA Hitachi Zaxis-370, Two Machines For Sale, Model-2021, Running Hours 15000, Good Running Conditions, @ Andhra Pradesh Granite (Midwest)Pvt.Ltd., Chimakurthy,Ongole - AP. Ph : 7032643709, 9000899762. [HA-501]

BUSINESS OFFER

■ ఆర్థిక సలహాలు, సూచనలు మరియు సహాయం ఇవ్వబడును. సిబిల్ స్కోర్ టేకోవర్, మార్టిగేజ్ సంబంధించి సంప్ర।।7997441253. [C-777176]

■ అద్భుత అవకాశం: బిజినెస్ అంటే భయపడేవారికి మీ పెట్టుబడికి Daily Income, సంప్రదించండి : 8143514395 [H-788746]

HEALTH CARE

GYNECOLOGY

■ కార్తీక్ హాస్పిటల్, సుంకేసుల రోడ్, కర్నూలు. సంతాన సమస్యలు, అన్ని రకాల స్త్రీ వ్యాధులు, జనరల్, బి.పి. షుగర్ వ్యాధులకు ఉత్తమ చికిత్స. డా।। యస్.చంద్రశేఖర్, M.D. ఫిజిషియన్, డా।। పార్వతీ దేవి, M.D., DGO., స్త్రీ వ్యాధి, ల్యాపరోస్కోపి నిపుణులు. టైమింగ్స్: 10-8PM, 08518-226162 [L-787275]

■ డా।। కె.అరవింద MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు. 2PM To 5PM & 5 PM-9PM. శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874 [L-787274]

ORTHOPEDIC SURGEON

■ డా।।యస్.రవితేజ రెడ్డి, M.S., (ORTHO) (KMC మణిపాల్) ఎముకలు, నరములు, వెన్నెముక & కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు. శిరీష పాలీ క్లినిక్, అపోలో హాస్పిటల్ ప్రక్కన, 3వ లైన్, N.R.పేట, కర్నూలు. 08518 – 228666, 83412 98666 [L-795150]

DENTAL

■ రేడియం డెంటల్ క్లినిక్ అన్నిరకాల దంత, నోటి సంబంధిత వ్యాధులకు ఉత్తమ చికిత్స. EHS ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు, క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ కలదు. సంప్ర: TDP ఆఫీస్ ఎదురుగా, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. సెల్: 86886 61622 [L-787300]

PHYSICIAN

■ డా।।కె.చంద్రమౌళీ రెడ్డి, Gen. MED, IDCCM, జనరల్ ఫిజిషియన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ యూనిట్, ప్రతి గురువారం ఫ్రీ షుగర్ చెకప్. శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874 [L-787273]

GENERAL & LAPROSCOPIC SURGEON

■ KGN మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, KVR గార్డెన్, వడ్డగేరి, కర్నూలు. ఆరోగ్య శ్రీ ద్వారా అపెండిక్స్, మొలలు, హెర్నియా, థైరాయిడ్, కాలికి క్లోమాలు, ఆర్థోపెడిక్, యూరాలజీ,ENT, సర్జికల్ గ్యాస్ట్రో, మొ।। శస్త్ర చికిత్సలు చేయబడును. 93463 48653 [L-787271]

D.T.R. హాస్పిటల్

#57/43-44, పాత మున్సిపల్ ఆఫీస్ రోడ్, ఫోర్ట్, కర్నూలు. ఫోన్: 8518-245133, సెల్ : 98492 17882

డా।। యస్.జవాద్ హుస్సేన్ MBBS, M.S. (Gen) FAGE (Manipal) FICS, FMAS సర్జికల్ స్పెషలిస్ట్, ల్యాపరోస్కోపిక్ సర్జన్ టైమింగ్స్ : ఉ।। 10 నుండి 12 గం।। - సా।। 7 నుండి 9 వరకు

డా।। డి.వాదిరాజ్ MBBS, సీనియర్ ఫిజిషియన్ సా।। 7 నుండి 9 గంటల వరకు

డా।। వలిబాషా MBBS, MD, Physician కన్సల్టెంట్ ఫిజిషియన్ సా।। 4 నుండి రా।। 10 గంటల వరకు

డా।। యం.డి.ఏజాజ్ పర్వేజ్ MBBS, MCCM (క్రిటికల్ కేర్ మెడిసిన్) (ఫెలోషిప్ ఇన్ డయాబెటాలజీ) ఉ।। 10 నుండి సా।। 4 గంటల వరకు

డా।। యస్.రవితేజరెడ్డి M.S. (Ortho) FAGE (MANIPAL) ఆర్థోపెడిక్ సర్జన్

CHILDREN & SKIN SPECIALIST

■ డా।। N. శ్రీనివాసులు రెడ్డి M.D, D.C.H., చిన్న పిల్లలు & చర్మ వ్యాధుల స్పెషలిస్ట్, చందమామ క్లినిక్, Opp బాలాజి నర్సింగ్ హోమ్, N.R. పేట, కర్నూలు. ఫోన్: 08518-225031, సెల్: 75692 21600. [L-787272]

MARRIAGE SERVICES

■ రెడ్డీస్ మ్యారేజ్ బ్యూరో అమ్మాయిలకు, అబ్బాయిలకు వివాహ సంబంధములు చూడబడును. సంప్ర: ఆంజనేయస్వామి గుడి వద్ద, ఇంద్రనగర్, డోన్. 82177 45697, 94926 38044 [L-787204]

WANTED

■ WANTED Qualified Well Experienced Teachers to Teach Physics and Maths for higher Classes. St.Lourds EM School. 94939 02958 [L-787417]

■ అటెండర్లు కావలెను. 10వ తరగతి చదివిన వారు స్కూలులో పని చేయుటకు అటెండర్లు కావలెను. ఓరియన్ స్కూల్, సాయినాథ్ నగర్, గుత్తి ఫ్లై ఓవర్, దగ్గర, కర్నూలు. 92469 22675 [L-787420]

■ ప్రముఖ శ్రీష్టకాంత్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు మార్కెటింగ్ మేనేజర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ ఇన్సెంటివ్స్ కలవు. సెల్: 87126 00601 [L-787293]

■ ప్రముఖ బ్యాంక్ ద్వారా పర్సనల్, బిజినెస్, హోం, మార్టిగేజ్ మొ।। లోన్స్ ఇప్పించుటకు లేడి టెలికాలర్స్ & మార్కెటింగ్ కన్సల్టెర్స్ (M/F) కావలెను. సంప్ర: 98665 04962 [L-787295]

■ అనుభవం గల ఆపరేషన్ థియేటర్స్ అసిస్టెంట్స్ కావలెను. సంప్ర: విజయ హాస్పిటల్, రెవిన్యూ కాలనీ, నంద్యాల రోడ్, కర్నూలు. ఫోన్: 08518-271009, 93478 50572 [L-787287]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qly: 10th-Degree, సంప్ర: భార్గవ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, కర్నూలు. సెల్: 99484 97845 [L-787298]

■ ప్రీమియం హోండా కార్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ మరియు లేడి రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర: 91006 67772, 90528 86102 [L-787289]

■ WANTED Em Teachers for I-V ENG & EVS VII-X PS. Contact: Adithya School, Kallur. 94901 30596, 08518-232596 [L-264]

■ Wanted Chemistry Faculty for Intermediate. For details Contact: Kurnool. Cell: 85007 80180 [L-787290]

■ Wanted Marketing Executives for Srisai Hanuman Homeo Clinic, Near State Bank of India, Central Plaza, Kurnool. 90594 39929 [L-787291]

■ WANTED DUTY Doctors (BUMS, BAMS, BHMS, MBBS) Contact: Dr. Kailash's Clear Skin, Vidya Nagar, KURNOOL. Cell: 93938 27032 [L-787267]

■ కర్నూలు నగరంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు ఉత్సాహవంతు లైన మార్కెటింగ్ టీం (M/F) కావలెను. మంచి జీతం +ఇన్సెంటివ్స్+ గిఫ్ట్స్. సెల్: 90004 44852 [L-787286]

■ ప్రముఖ NGO కంపెనీ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ మరియు అకౌంటెంట్ స్త్రీలకు మాత్రమే. Qly: రిసెప్షనిస్ట్: 12th (or) డిగ్రీ, అకౌంటెంట్: B.Com & Tally. అడ్రస్: Nurtures Hope for Humanity, U-Con Residency, Opp: New Busstand, KNL. 88853 80249, 90637 76295 [L-787288]

■ క్లీనింగ్ సర్వీసెస్ నందు పనిచేయుటకు నెల జీతానికి వర్కర్స్ కావలెను. హౌస్, సంప్, బాత్రూం, టాయిలెట్స్, సిన్‌టెక్స్ ట్యాంక్ క్లీనింగ్ మొదలగునవి. 2 వీలర్ ఖచ్చితంగా ఉండాలి. శాలరీ+ ట్రావెలింగ్ అలవెన్స్ కలవు. సంప్ర: 98858 82404 [L-787253]

■ Wanted Hospital Executive-(1), Qly: Degree (Driving Licence, Two Wheeler Compulsary) Lady Operation Theatre Assistant -(1), ANM Sisters-(2), ఆయాలు-2 Salary As per the qualification and Experience. Contact: Radha Krishna Hospitals, Roja Lane, Prakash Nagar, KURNOOL. [L-787285]

■ ఎంత చదివినా ఇంటి వద్దే ఉంటూ ఏ ఉద్యోగం చేయాలో తెలియక ఇబ్బంది పడుతున్నారా? ఇపుడు వస్తున్న జీతం మీకు సరిపోవడం లేదా? మీరు డిగ్రీ, బి.టెక్ చదివినా చదువుతున్నా మాకు ఓకే. తక్కువ వ్యవధిలోనే మంచి ఉద్యోగం పొందేలా మీకు పూర్తి స్థాయిలో గైడెన్స్ ఇచ్చి మిమ్మల్ని ఉన్నత స్థానంలో నిలబెట్టే బాధ్యత మాది. ఇంకెందుకు ఆలస్యం వెంటనే ఫోన్ చేయండి. ఐవిన్ ఇండియా గ్రూప్ – 91542 00158 [L-787297]

■ INC ఆఫీస్ నందు పనిచేయుటకు యువతి యువకులు కావలెను. P/T-9K / F/T - 24K. ఇతర వివరాలకు ✆ 9848669434 [G-786476]

■ నంద్యాల సిటీలోని ప్రముఖ అగ్రికంపెనీలో పని చేయుటకు సేల్స్ & ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వ్యవసాయ పరికరాల రంగంలో అనుభవం గలవారికి ప్రాధాన్యత.8919052779, 9121887272 [G-751523]

■ OPPORTUNITY FOR FEMALE MANAGERS IN NATURALS SALON, S.V. COMPLEX KURNOOL. CON: 9177155499. [C-777178]

■ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో వర్క్ చేస్తూ నెలకు 35,000/- వరకు సంపాదించుకొనే అవకాశం. పార్ట్ / ఫుల్ టైం, ఎటువంటి ఫీజుల ఉండవు. సంప్ర : 91217 48631 [V- 797262]

■ నంద్యాల జిల్లాలో మండలాల వారిగా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత: 10th–డిగ్రీ, జీతం: 15–20 వేలు, సంప్రదించండి: 8885722978. [C-777170]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, వార్డ్ బాయ్స్, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036931, 9246585901 [HA-11729]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K, ఏజెంట్ కమీషన్ 3K ఫోన్ : 9848571888 [HA-502]

■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 12000-35000/- ఫ్రీ రూమ్ + భోజనం. Hyd ఫోన్ : 9391753308 [HA-504]

■ Urgently Required Plumber, Electrician, Cooking Master, House Keeping Boys and Telecallers for Hotel Ph: 8309909633, 8637338326, 7893174029 [HA-481]

■ అర్జెంట్‌గా మూతపడ్డ కంపెనీ పొణ్యం రైల్వే గేట్ దగ్గర స్టీల్ కంపెనీలో పనిచేయుటకు వాచ్‌మెన్ మరియు సూపర్‌వైజర్ కావలెను. కుటుంబంతో ఉండవలెను (ఉచిత గృహ వసతి) Email:mktg.sec2011@gmail.com సంప్రదించండి : 9440050036, 9491824592, 7569783139, 040-27813011 [H-788654]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

